<u>ః ధనుర్మాసోత్సవమ్ ః శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ః</u>

<u>ః రచన : శ్రీమతి తెలికిచర్ల కందాడై సీతమ్మ గారు – **21.12.2021** ః</u>

<u>ః సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ః</u>

<u>ః గానం : డా॥ కొమాండూరి వేంకట కృష్ణ, అధ్యాపకులు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల, తి.తి.దే. ః</u>

**01.** పల్లవి : శౌరి కథాసుధా రసమును చవి ఎరుంగని సాధ్వీలెమ్మా ।
సారెకు పక్షులు మేతకై సాగుబారె అరచుచు అవిగో ।
శ్రీ రమణీ మనోవిహారుని చెంతజేరి మేలు కొలుపగా ।
తీరుగ నూదునట్టి శంఖధ్వాన మదిగో వినలేదా ॥

॥ శౌరి కథాసుధా ॥

**02.** చరణం : పూతన విసమును ద్రావి పొఱపున రాక్షసావిష్టమౌ ।
పాతకంబగు బండి చక్రము పాదముల నొక తాపుతన్నిన ।
ప్రీతి క్షీర జలనిధిని శేషుని పైన పవ్వళించిన జగతీ ।
నాథుని కీర్తనమ్ము చేయుగ అరుగుదెంచు యోగులరుగో ॥

॥ శౌరి కథాసుధా ॥

**03.** చరణం : పరమ ఋషులు భక్తి మీరగ స్మరణు జేసెడి నామమదిగో ।
సగుగ మా మదిలోన జొచ్చియు చల్లబరచి లేపెనమ్మా ।
సరసిజాక్షి నిద్దుర మేల్కొని సత్వరంబుగను చనుదెంచి ।
గురుతర వ్రతంబు ఒనరింపగ కూడగ నిను ప్రార్థించెదము ॥

॥ శౌరి కథాసుధా ॥

\- - -